


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 21-04-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 188 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



అమరావతి: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలందరికి నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ.. సీతారాముల కళ్యాణాన్ని ప్రజలు వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సీతారాముల, దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభిలషించారు. కరోనా విపత్తును ఎదుర్కొనే శక్తి ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది



అమరావతి: అన్నదాతలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా.. ఆరు లక్షల మందికి పైగా రైతులకు వడ్డీ రాయితీ అందించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. 2019-20 రబీ సీజన్‌లో లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకుని ఏడాదిలోపు తిరిగి చెల్లించిన 6,27,906 మంది రైతులకు ఏపీ ప్రభుత్వం వడ్డీ రాయితీ అందించింది. ఈ మేరకు సీఎం జగన్ మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి రూ.128.47 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో 60శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని అన్నారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బకాయిలను కూడా చెల్లించామని చెప్పారు. రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలతో ఎంతో మేలు జరుగుతోందని చెప్పారు. వచ్చే నెలలో మరో విడత రైతు భరోసా సాయం అందిస్తామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఇక లక్ష రూపాయల వరకు పంట

### రైతుల ఖాతాల్లోకి వడ్డీ రాయితీని జమ చేసిన సీఎం జగన్

రుణాలు తీసుకుని, ఏడాది లోపు ఆ రుణం తిరిగి చెల్లించిన రైతులందరికీ సున్నా వడ్డీ పంట రుణాల పథకం వర్తింపజేస్తున్న విషయం తెలిసిందే.

అయితే రైతులకు ఇప్పటివరకు రూ.1,132.54 కోట్ల వడ్డీ రాయితీని ప్రభుత్వం అందజేసింది. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా వడ్డీలేని రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు.. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం అమలు చేస్తున్నారు. తొలుత ఈ-క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే సున్నా వడ్డీ పంట రుణాల పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు. అయితే ఈ-క్రాప్‌లో 2,50,550 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారు. మిగిలిన రైతులలో బ్యాంకర్లు అర్హులుగా గుర్తించిన వారందరికీ ఇప్పుడు సీఎం జగన్ ఉదారంగా ఈ పథకాన్ని వర్తింజేసి వడ్డీ రాయితీ చెల్లిస్తున్నారు.



## భక్తులకు మరింత సులభతరంగా 'తిరుమల' గదులు



తిరుమల: ఆన్‌లైన్‌లో ముందస్తుగా బుక్ చేసుకున్న యాత్రికులు తిరుమలలో మరింత సులభతరంగా గదులు పొందేలా టీటీడీ పలు మార్పులు తీసుకొచ్చింది. ఇందుకోసం తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం, అలిపిరి టోల్‌గేట్, శ్రీవారి మెట్టు వద్ద గదుల రశీదుల స్కానింగ్ కేంద్రాలను సోమవారం ప్రారంభించింది. వీటితోపాటు ఓఆర్‌వో జనరల్ కార్యాలయంలో ఇదివరకే ఉన్న కౌంటర్ల వద్ద గదుల రశీదులను స్కాన్ చేసుకోవచ్చు. నూతన విధానంలో యాత్రికులు సీఆర్‌వో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చేశారు.

యాత్రికులు గదుల రిసిప్టును స్కాన్ చేయించుకున్న కొంత సమయంలోనే రిజిష్టర్డ్ మొబైల్ నంబరుకు సబ్ ఎంక్వైరీ కార్యాలయ వివరాలు పంపుతారు. తద్వారా యాత్రికులు నేరుగా గదులు పొందే అవకాశాన్ని కల్పించారు.

అదేవిధంగా, త్వరలో తిరుమలలో సీఆర్వో కార్యాలయాన్ని వికేంద్రీకరించి ఆరు ప్రాంతాల్లో 12 రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అలాట్‌మెంట్ కౌంటర్లను సబ్ ఎంక్వైరీ కార్యాలయాలకు తరలిస్తారు.

# కోవిడ్ వైద్య సేవలకు సమాయత్తం కావాలి

### మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

శ్రీకాకుళం : కోవిడ్ వైద్య సేవలకు సమాయత్తం కావాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుత కోవిడ్ పరిస్థితులపై రిమ్స్ లో మంగళవారం మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లాలో 17 వందల కోవిడ్ బెడ్స్, 15 వందల క్వారంటైన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కేసులు పెరగక ముందే వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా కనీసం 2 వేల కోవిడ్ బెడ్స్, 3 వేల క్వారంటైన్ బెడ్స్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ

పేషెంట్లకు 24 గంటలు వైద్యసేవలు



అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. కోవిడ్ ఫస్ట్ వేవ్ సమయంలో వైద్యులు

తరువాయి 2లో..

# రాహుల్ గాంధీకి కరోనా పాజిటివ్

న్యూఢిల్లీ : దేశంలో కరోనా విజృంభణ కొనసాగుతుంది. సాధారణ ప్రజలతో పాటు రాజకీయ, సినీ ప్రముఖులు సైతం ఈ మహమ్మారి బారిన పడుతున్నారు. ఇప్పటికే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా బారిన పడిన విషయం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కరోనా బారిన పడ్డారు. ప్రస్తుతం ఆయన హోం ఐసోలేషన్‌లోకి వెళ్లారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. 'నాలో

తరువాయి 2లో..



## పది, ఇంటర్ పరీక్షలు రద్దు చేయాలి



అమరావతి: ఏపీలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలను రద్దు చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. కరోనా విజృంభణతో రాష్ట్ర ప్రజలు తీవ్ర భయాం దోళనలో ఉంటే ప్రభుత్వం మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు కరోనా బారిన పడ్డారని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొవిడ్ సెకండ్ వేవ్ వల్ల నిత్యం వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే ప్రభుత్వం చెప్పిన షెడ్యూల్ ప్రకారమే పది, ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామనడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షల కోసం వెళ్లి వచ్చే విద్యార్థుల ద్వారా వైరస్ మరింత వ్యాప్తి చెందే ప్రమాదం పొంచి ఉందన్నారు.

ఏపీలో 16 లక్షల మందికి పైగా పది, ఇంటర్ విద్యార్థులు న్నారని.. వారు కరోనా బారిన పడితే పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని పవన్ ప్రశ్నించారు. పరీక్షల పెట్టే విషయంలో ప్రభుత్వం సమర్థించుకున్న తీరు హాస్యాస్పదమన్నారు. పదో తరగతి పరీక్షలు నిర్వహించకపోతే ఆర్మీ ఉద్యోగాలు కోల్పోతారనడం అర్థరహితమన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సీబీఎస్‌సీ పదో తరగతి పరీక్షలను రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. పది, ఇంటర్ పరీక్షల విషయంలో తెలంగాణ ప్రభుత్వంలాగే ఏపీ కూడా నిర్ణయం తీసుకోవాన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ట్విటర్‌లో ఓ ప్రకటన విడుదల చేశారు.

# మహమ్మారిని అదుపులోకి తేవచ్చు

### : డబ్ల్యూహెచ్‌ఓ

### వనరులను నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని పిలుపు



వాషింగ్టన్: వచ్చే కొన్నినెలల్లోనే కరోనా మహమ్మారిని అదుపులోకి తేవడం ప్రపంచ దేశాలకు సాధ్యమని ప్రపంచ ఆరోగ్యసంస్థ అభిప్రాయపడింది. ఇందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను ప్రపంచ దేశాలు నిష్పక్షపాతంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని విజ్ఞప్తి చేసింది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా ఉద్ధృతి మరింత పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన డబ్ల్యూహెచ్‌ఓ.. మహమ్మారిపై ప్రపంచ దేశాలు కలిసిపోరాడాలని పిలుపునిచ్చింది.

'కొన్ని నెలల్లోనే కరోనా వైరస్ మహమ్మారిని నియంత్రణలోకి తెచ్చేందుకు పలు మార్గాలున్నాయి. ఇందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వనరులను అన్ని దేశాలు నిష్పక్షపాతంగా వినియోగించుకుంటే ఇది కచ్చితంగా సాధ్యమవుతుంది' అని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ గెబ్రెయేసస్ పేర్కొన్నారు. కొంతకాలంగా కరోనా వైరస్ ఉద్ధృతి ప్రమాదకర స్థాయిలో పెరగడం పట్ల డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 25 నుంచి 59ఏళ్ల మధ్య వయసు వారిలోనూ వైరస్ వ్యాప్తి చెందుతోందని.. ఇందుకు తీవ్రత ఎక్కువగా ఉన్న కొత్తరకాలే కారణమని అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా విలయానికి 10లక్షల మంది ప్రాణాలు కోల్పోవడానికి 7నెలల సమయం పడితే, మరో నాలుగు నెలల్లోనే ఆసంఖ్య 20లక్షలకు చేరింది. ఆ తర్వాత మరో మూడు నెలల్లోనే కరోనా మరణాల సంఖ్య 30లక్షలకు చేరడం ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ ఆందోళన వ్యక్తంచేశారు.

**వ్యాక్సిన్ నేషనలైజేషన్ అనైతికం: గ్రెటా**

ప్రపంచవ్యాప్తంగా కరోనా వ్యాక్సిన్ కోసం డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కొన్ని దేశాలు 'వ్యాక్సిన్ నేషనలైజేషన్'ను అనుసరించడంపై పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బెర్గ్ విరుచుకుపడ్డారు. అభివృద్ధి చెందుతోన్న దేశాలు వ్యాక్సిన్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ.. కేవలం ధనిక ఆదాయ దేశాలు తమ పౌరులకే వ్యాక్సిన్ పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వడం అనైతికమన్నారు. ధనిక ఆదాయ దేశాల్లో ప్రతి నలుగురిలో ఒకరు వ్యాక్సిన్ తీసుకుంటుండగా, పేద దేశాల్లో మాత్రం ప్రతి 500మందికి ఒకరు మాత్రమే వ్యాక్సిన్ అందుబాటులో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్చువల్ పద్ధతిలో జరిగిన డబ్ల్యూహెచ్‌ఓ మీడియా సమావేశంలో గ్రెటా థన్‌బర్గ్ అతిథిగా హాజరయ్యారు.



# కోవిడ్ వైద్య సేవలకు సమాయత్తం కావాలి



శ్రీకాకుళం : కోవిడ్ వైద్య సేవలకు సమాయత్తం కావాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుత కోవిడ్ పరిస్థితులపై రిమ్స్ లో మంగళవారం మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లాలో 17 వందల కోవిడ్ బెడ్స్, 15 వందల క్వారంటైన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కేసులు పెరగక ముందే వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా కనీసం 2 వేల కోవిడ్ బెడ్స్, 3 వేల క్వారంటైన్ బెడ్స్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పేషెంట్లకు 24 గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. కోవిడ్ ఫస్ట్ వేవ్ సమయంలో వైద్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని, అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మీ సేవలను విస్తరింపజేసి ప్రాణదాతలు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో మొత్తం కేసులు వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, వారి ప్రస్తుత పరిస్థితి, మెరుగుపడిన వారి వివరాలు, అందుబాటులో వైద్యం, అంబులెన్సుల అందుబాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండి సేవలను విస్తరింపజేసి కోవిడ్ వైద్యం అందించడంలో, కోవిడ్ నియంత్రణలో పూర్తి సహాయ సహకారాలు అందజేయలని కోరారు. పాజిటివ్ కేసులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందాలని ఆయన సూచించారు. కోవిడ్ కేసుల చికిత్సకు ప్రభుత్వం ప్రకటించిన ధరలకే ప్రైవేట్ వైద్యం అందించాలని, అందుకు పటిష్టమైన పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ప్రజలు కోవిడ్ నియంత్రణకు సహకరించాలని మంత్రి కోరారు. మార్కెట్ కు ఉదయం పూట విపరీతంగా జనాలు వస్తూ గుంపులుగా సంచరిస్తున్నారని దీని ద్వారా కోవిడ్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్లు ఖాళీగా ఉండే మధ్యాహ్నం సమయాలలో మార్కెట్ చేసుకోవడం వలన జన సమూహాల భారీన పడమని సూచించారు. కోవిడ్ వ్యాప్తిని నిర్మూలించవచ్చని అన్నారు, ప్రజలు కచ్చితంగా మాస్కులు ధరించాలని, తరచుగా చేతులు శుభ్రపరచుకోవాలని, సామాజిక దూరం, స్వీయ నియంత్రణ తప్పక పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ళు దాటి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

### ఇల్లు కాలిపోయిన బాధితులకు
## నిత్యవసర వస్తువులు పంపిణీ



భీమునిపట్నం : బీ జీవి ఎం సి 2వ వార్డు కుమ్మరి వీధిలో పొట్నూరు రమణమ్మ ,అరటి కోట్ల వర లక్ష్మి, అనే పేద మహిళలు కొంత కాలంగా కుమ్మరి వీధి లో పెంకుటింట్లో నివాసం ఉంటున్నారు. నిన్న ఉదయం ఇల్లు కా లి పోవడం. తో ,ఇంట్లో ఉన్న బట్టలు ,సామాన్లు బూడిద అయిపోయాయి.ఈ విషయం తెలుసుకున్న వై సి పి అధికార ప్రతినిధిశిల్లా కరుణాకర్ రెడ్డి బాధితులకు అవసరమైన నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి , చిప్పాడ వెంకటేష్ , పట్నాల రాము ,చిల్ల ప్రమీల , జీరు పద్మ , చెట్ల అప్పల సురమ్మ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొనడంతో యువకుడు మృతి



భీమునిపట్నం : లారీ ఢీకొన్న సంఘటన లో వ్యక్తి యువకుడు మృతి చెందగా, వేరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు కధనం ప్రకారం మంగళవారం విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం, అగ్రహారం గ్రామానికి చెందిన గుడివాడ గోవింద్(22 )తన స్నేహితుడు గోర్లు రమణ(22)తో మెడికల్ టెస్ట్ కోసం గాజువాక బైక్ పై వెళ్లి తిరిగి తమ గ్రామానికి వస్తుండగా తగరపువలస హైవే పున్నమి రెస్టారెంట్ వద్ద లారీ ఢీకొనడంతో గుడివాడ గోవింద్ అక్కడి కక్కడే మృతి చెందగా గోర్లు రమణ కు గాయాలయ్యాయి. మృతదేహంను పంచనామా నిమిత్తం భీమిలి మార్చురీకి తరలించగా క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# కోవిడ్ వైద్య సేవలకు సమాయత్తం కావాలి

అందించిన సేవలు చిరస్మరణీయమని, అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మీ సేవలను విస్తరింపజేసి ప్రాణదాతలు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో మొత్తం కేసులు వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, వారి ప్రస్తుత పరిస్థితి, మెరుగుపడిన వారి వివరాలు, అందుబాటులో వైద్యం, అంబులెన్సుల అందుబాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

వైద్య సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండి సేవలను విస్తరింపజేసి కోవిడ్ వైద్యం అందించడంలో, కోవిడ్ నియంత్రణలో పూర్తి సహాయ సహకారాలు అందజేయలని కోరారు.

పాజిటివ్ కేసులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందాలని ఆయన సూచించారు. కోవిడ్ కేసుల చికిత్సకు ప్రభుత్వం ప్రకటించిన ధరలకే ప్రైవేట్ వైద్యం అందించాలని, అందుకు పటిష్టమైన పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ప్రజలు కోవిడ్ నియంత్రణకు సహకరించాలని మంత్రి కోరారు. మార్కెట్ కు ఉదయం పూట విపరీతంగా జనాలు వస్తూ గుంపులుగా సంచరిస్తున్నారని దీని ద్వారా కోవిడ్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్లు ఖాళీగా ఉండే మధ్యాహ్నం సమయాలలో మార్కెట్ చేసుకోవడం వలన జన సమూహాల భారీన పడమని సూచించారు. కోవిడ్ వ్యాప్తిని నిర్మూలించవచ్చని అన్నారు, ప్రజలు కచ్చితంగా మాస్కులు ధరించాలని, తరచుగా చేతులు శుభ్రపరచుకోవాలని, సామాజిక దూరం, స్వీయ నియంత్రణ తప్పక పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ళు దాటి బయటకు రావద్దని విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశంలో రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కోవిడ్ స్పెషల్ ఆఫీసర్ కాంతిలాల్ దండే, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, సీతంపేట ఐటీడీఏ పీ.ఓ సిహెచ్. శ్రీధర్, రిమ్స్ సూపరింటెండెంట్ డా.ఏ.కృష్ణమూర్తి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి కరోనా పాజిటివ్

కోవిడ్ లక్షణాలు కనిపించడంతో పరీక్షలు చేయించుకున్నాను. పాజిటివ్ అని తేలింది. నాతో సన్నిహితంగా మెలిగిన వారంతా జాగ్రత్తలు తీసుకోండి' అని రాహుల్ ట్వీట్ చేశారు.

అంతకుముందు వ్యాక్సినేషన్ మూడో విడతపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. ఈ విధానంలో బలహీన వర్గాల వారికి వ్యాక్సిన్ అందుతుందనే భరోసా లేదని ఆయన విమర్శించారు.

# రైతులకు అండగా ప్రభుత్వం




శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం రైతులకు సున్నావడ్డీ పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ రైతు భరోసా కార్యక్రమం, రైతులకు ఉచిత పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పెట్టుబడి రాయితీ తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

కస్టమ్ హైర్ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందుబాటులో పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మల్టీపర్పస్ కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు విరాజిల్లుతున్నాయని పేర్కొంటూ రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కల్లాల వద్దనే ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని అప్పలరాజు పేర్కొన్నారు. విత్తన దశ నుండి పంట చేతికి అంది వచ్చే వరకు రైతులకు అవసరమగు అన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేపడుతున్నారని, రాష్ట్రంలో లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారని ఆయన తెలిపారు.

సున్నావడ్డీ కార్యక్రమం క్రింద శ్రీకాకుళం జిల్లాలో 68,401 మంది రైతులకు రూ.6.04 కోట్లు సున్నా వడ్డీగా జమ అయిందన్నారు. పలాస నియోజకవర్గంలో పలాస మండలంలో 264 మంది రైతులకు రూ.4.40 లక్షలు., మందస మండలంలో 2236 మంది రైతులకు రూ.17.31 లక్షలు., వజ్రపు కొత్తూరు మండలంలో 1561 మంది రైతులకు రూ.18.74 లక్షలు వెరసి 4061 మంది రైతులకు రూ.40.42 లక్షలు.,

## డీజీపీ సవాంగ్ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మారన్న



విజయవాడ : ఆంధ్ర ఒరిస్సా స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు ముత్తన్నగిరి జలంధర రెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మావోయిస్టు జలంధర్ రెడ్డి అలియాస్ మారన్నపై 20 లక్షల రివార్డ్ ఉందని డీజీపీ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లపై దాడులు చేసిన సంఘటనల్లో మారన్న పాత్ర ఉందన్నారు. ముత్తన్నగిరి జలంధర్ అలియాస్ మారన్న అలియాస్ కృష్ణ (40) కొంపల్లి, సిద్దిపేట జిల్లా, తెలంగాణకు చెందిన మావోయిస్టు అని, మెదక్ డిస్ట్రిక్ట్ కమిటీలో మొదట జాయిన్ అయ్యాడని వెల్లడించారు. ఏఓబీలో పలు దాడులు, 2008 బలిమెల సంఘటనలో మారన్న సభ్యుడుగా ఉన్నాడని డీజీపీ సవాంగ్ తెలిపారు. సున్నిపెంట, ఎర్రగొండపాలెంలో జరిగిన బాంబు పేలుళ్ళలో, విన్నికృష్ణ, మలా?న్‌గిరి కలెక్టర్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో నిందితుడిగా ఉన్నాడని పేర్కొన్నారు.

ఆరు హత్యలలో నిందితుడైన మారన్న.. ప్రజా బలం లేక తాను జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నాడని తెలిపారు. పార్టీ గతంలో లాగా లేకపోవడం, ఏజెన్సీ ప్రాంతాలలో పార్టీలో రిక్రూట్‌మెంట్ లేకపోవడం వల్ల కూడా మారాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఏఓబీలో ఎక్కువగా జరుగుతున్న పోలీస్ యాక్టివిటీస్‌తో రిక్రూట్‌మెంట్ లేదంటున్నాడని, ప్రభుత్వం ఇచ్చిన కొత్త లొంగుబాటు పాలసీకి ఆకర్షితుడై స్వయంగా లొంగిపోయాడని తెలిపారు. ఏపీ ప్రభుత్వం నుంచి అతను మారడానికి కావలసిన అన్ని సదుపాయాలు అందిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు.

# రైతు బాగుంటే సమాజం బాగుంటుంది




శ్రీకాకుళం : రైతు బాగుంటే సమాజం బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. డా. వై.యస్.ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. ప్రతి వాగ్దానాన్ని అమలు చేశామని ఆయన తెలిపారు. పగటి పూట 9 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతోందని ఆయన అన్నారు. 2019 - 20 ఖరీఫ్, రబి పంటలకు రుణాలు తీసుకుని సకాలంలో తిరిగి చెల్లించిన 6,27,906 మంది రైతులకు రూ.128.47 కోట్లు సున్నా వడ్డీ క్రింద జమ చేస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమానికి రూ.61,119 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. గతంలో బకాయిలుగా ఉన్న రూ.1180.66 కోట్లను కూడా చెల్లించామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో 68,401 మంది రైతులకు రూ.6.04 కోట్లు సున్నా వడ్డీగా జమ అయిందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇచ్ఛాపురం మండలంలో 1423 మంది రైతులకు రూ.12.17 లక్షలు., కంచిలి మండలంలో 1161 మంది రైతులకు రూ.10.53 లక్షలు., కవిటి మండలంలో 1369 మంది రైతులకు రూ.15.14 లక్షలు., సోంపేట మండలంలో 1177 మంది రైతులకు రూ.8.32 లక్షలు వెరసి 5130 మంది రైతులకు రూ.46.19 లక్షలు. పలాస నియోజకవర్గంలో పలాస మండలంలో 264 మంది రైతులకు రూ.4.40 లక్షలు., మందస మండలంలో 2236 మంది రైతులకు రూ.17.31 లక్షలు., వజ్రపు కొత్తూరు మండలంలో 1561 మంది రైతులకు రూ.18.74 లక్షలు వెరసి 4061 మంది రైతులకు రూ.40.42 లక్షలు., టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి మండలంలో 1846 మంది రైతులకు రూ.1.22 లక్షలు., నందిగాం మండలంలో 1937 మంది రైతులకు రూ.17.19 లక్షలు., సంతబొమ్మాళి మండలంలో 1698 మంది రైతులకు రూ.12.67 లక్షలు., కోటబొమ్మాళి మండలంలో 1128 మంది రైతులకు రూ.6.63 లక్షలు వెరసి 6609 మంది రైతులకు రూ.53.72 లక్షలు., పాతపట్నం నియోజకవర్గంలో పాతపట్నం మండలంలో 1143 మంది రైతులకు రూ.10.28 లక్షలు., మెలియాపుట్టి మండలంలో 1234 మంది రైతులకు రూ.9.21 లక్షలు., ఎల్.ఎన్. పేట మండలంలో 1651 మంది రైతులకు రూ.1.20 లక్షలు., కొత్తూరు మండలంలో 938 మంది రైతులకు రూ.7.73 లక్షలు., హిరమండలంలో 1321 మంది రైతులకు రూ.11.65 లక్షలు వెరసి 6287 మంది రైతులకు రూ.50.08 లక్షలు., శ్రీకాకుళం నియోజకవర్గంలో శ్రీకాకుళం మండలంలో 1983 మంది రైతులకు రూ.15.67 లక్షలు., గార మండలంలో 2828 మంది రైతులకు రూ.23 లక్షలు., ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మండలంలో 2847 మంది రైతులకు రూ.24 లక్షలు., పొందూరు మండలంలో 2911 మంది రైతులకు రూ.23.71 లక్షలు., బూర్జ మండలంలో 1969 మంది రైతులకు రూ.18.89 లక్షలు., సరుబుజ్జిలి మండలంలో 1762 మంది రైతులకు రూ.19.10 లక్షలు వెరసి 9489 మంది రైతులకు రూ.85.72 లక్షలు., ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల మండలంలో 284 మంది రైతులకు రూ.3.26 లక్షలు., జి.సిగడాం మండలంలో 4314 మంది రైతులకు రూ.24.85 లక్షలు., రణస్థలం మండలంలో 567 మంది రైతులకు రూ.5.06 లక్షలు., లావేరు మండలంలో 2394 మంది రైతులకు రూ.15.53 లక్షలు వెరసి 7559 మంది రైతులకు

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు, శాసన సభ్యులు కంబాల జోగులు, వ్యవసాయ మిషన్ బోర్డు డైరెక్టర్ గొండు రఘురామ్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రాబర్ట్ పాల్, ఎడి శ్రీనివాస్, ఎల్.డి.ఎం జి.వి.బి.డి.హరిప్రసాద్, డిసిసిబి సిఇఓ దత్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తెదేపా అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉన్న చంద్రబాబు 71 ఏళ్లు పూర్తి చేసుకుని 72వ ఏట అడుగు పెట్టారని నేతలు వెల్లడించారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేతలు ఆకాంక్షించారు. విభజన గాయాలతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఏర్పాటైన రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చారని గుర్తు చేశారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీలు టీడీ జనార్దన్, అశోక్‌బాబు, అధికార ప్రతినిధి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం, అనంతపురంలో..

నలభై ఏళ్లుగా రాజకీయాల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన వ్యక్తి చంద్రబాబు అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కొనియాడారు.

విశాఖలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే బాబు మళ్లీ సీఎం కావాలన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు శ్రేణులతో కలిసి అనంతపురంలో వేడుకలు నిర్వహించారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



గాజువాక : నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 72వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తేదేపా శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో భారీ కేక్ ను కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా తెదేపా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉన్న చంద్రబాబు 71 ఏళ్లు పూర్తి చేసుకుని 72వ ఏట అడుగు పెట్టారని వెల్లడించారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. జీవీఎంసీ 67వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు అధ్యక్షతన తెలుగు దేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విభజన గాయాలతో ఉద్యో గులకు జీతాలు కూడా అధికారులకు ఇవ్వలేని పరి స్థితిలో ఏర్పాటైన రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చారని గుర్తు చేశారు. చంద్రబాబు ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించా లని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసకపల్లిలో కరోనాపై ముమ్మర ప్రచారం

సబ్బవరం : కరోనా మహమ్మారి రెండో దశ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సబ్బవరం ఎంపీడీవో బి. రమేష్ నాయుడు అన్నారు. అసకపల్లి గ్రామంలో కరోనా అవగాహన ప్రచార రథాన్ని సర్పంచ్ కర్రీ నర్సింగరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామమంతా తిరుగుతూ ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు. కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సచివాల యంలో సర్పంచ్ నర్సింగరావు వాలెంటర్లకు ఉగాది పుర స్కారాలు అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ కరణం సురేష్ బాబు, రమేశ్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## తొమ్మిదవ వార్డు శాంతినగర్ లో

# మురుగు కాలువల సమస్య పరిష్కరించండి

*అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి*



9వ వార్డులో మురుగుతో ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న చైర్ పర్సన్ ఆదిలక్ష్మి

నర్సీపట్నం : మున్సిపాలిటీ లో గల తొమ్మిదో వార్డు శాంతినగర్ లో.... డ్రైనేజీ మరియు కాలువల సమస్యలు ఎక్కువగా ఉన్నా యని తెలుసుకొని హుటాహుటిన అక్కడికి వెళ్లి నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుడ బండి ఆదిలక్ష్మి పరిశీలన చేసారు. మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది, సచి వాలయం సిబ్బంది తో కలిసి వెళ్లి ...ఇక్కడ ఉన్న డ్రైనేజి సమస్య ఉందని గుర్తించా మన్నారు. ఇక్కడ సమస్య పరిష్క రించాలని చైర్పర్సన్ ఆదిలక్ష్మి అధికారు లకు ఆదేశించడం జరిగింది.

## డిగ్రీ కళాశాలలో

# వాలంటీర్ల సేవలకు సత్కార వేడుకల కార్యక్రమం



పాడేరు : చింతపల్లి మండల కేంద్రంలోని మంగళవారం డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వాలంటీర్ల సేవలకు సత్కార వేడుకల గ్రామ వార్డు వాలంటీర్లకు సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర, పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో అతిథులుగా విచ్చేసిన అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామవాలంటీర్స్‌కు సత్కారం గ్రామ సేవకుడు అంటే ఒక ఉద్యోగం కాదుఒక సమాజ సేవ, ఒక సేవా భావం ఒక కర్తవ్యం ఒక బాధ్యత! అని నమ్మి కేవలం 5000/- రూపాయల గౌరవ వేతనానికి, నిస్వార్థ సేవలు అందించిన గ్రామ వాలంటీర్లకు రాష్ట్ర ప్రభు త్వం తరపున సత్కారం చేస్తున్న మన సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక అభి వందనలు, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం సాధించే ప్రతి విజయం వెనుక అనునిత్యం శ్రమించే వాలంటీర్ల సేవలు ఎనలేనివీఅనిఎంపీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ చంద్, పాడేరు ఐటీడీఏ పీఓ డావేంకటేశ్వర్లు, ఆర్‌డీఓ శివజ్యోతి, నర్సీపట్నం ఆర్డీవో మౌర్య, జేసీ అరుణ్‌బాబు, ఏఎస్పి విద్య సాగర్, ఎంపిడిఓలు, ఎంఆర్‌ఓలు, వైసీపీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కరోనా నివారణపై తీసుకున్న చర్యలు శూన్యం

**అరకు పార్లమెంట్ (టీఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు తమర్ల సత్యనారాయణ**



పాడేరు : కరోనా సెకండ్ వేవ్ పట్ల అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే అప్రమత్తమై నివారణకు చర్యలు చేపడితే జగన్ రెడ్డి మాత్రం ఏపీలో అసలు కరోనానే లేదన్నట్లు వ్యవహరిస్తూ పాలన గాలికొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రాష్ట్రంలో రోజు రోజుకీ కరోనా విజృంభిస్తున్నా ప్రభుత్వం కరోనా నివారణపై తీసుకున్న చర్యలు శూన్యం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందల సంఖ్యలో కరోనా బారినపడుతున్నారు. ఒక్క రోజే ముగ్గురు ఉపాధ్యాయులు చనిపోయారు. హాస్పిటల్స్ లో వ్యాక్సిన్ లేదు, రోగులకు సరిపడా మందులు, బెడ్లు లేవు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే జగన్ రెడ్డి మాత్రం కరోనా నివారణ చర్యలు గాలి కొదిలి విద్యార్థులు ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు లాక్ డౌన్ విధించి స్కూల్స్, కాలేజీలు మూసివేశారు, ఇప్పటికే పలు బోర్డ్ ఎగ్జామ్స్ ను కూడా రద్దు చేసాయి కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ (సిస్సిఇ) బోర్డు కొద్ది రోజుల క్రితం దేశంలో కరోనా పరిస్థితుల నేపథ్యంలో 10వ, 12వ తరగతి పరీక్షలను వాయిదావేసింది.కానీఏపీలోమాత్రం 10 వతరగతి, ఇంటర్మీడియట్ పరిక్షలు రద్దు చేయకపోగా కనీసం ఆ విద్యార్థులకు సెలవులు కూడా ఇవ్వకుండా విద్యార్థుల ప్రాణాలు పణంగా పెట్టి జగన్ మోహన్‌రెడ్డి చోద్యం చూస్తున్నారు.

పరీక్షలు రద్దు చేయకుండా ఎవరి ప్రయోజనాల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

10 వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలి అని అరకు పార్లమెంట్ (టీఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు తమర్ల సత్య నారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లో నందీష్, పండు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్స్‌కు సత్కారం

భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి... ఎన్నోసేవలు అందిస్తున్న వాలంటీర్స్ ను గుర్తించి.వాళ్లందరికీ సత్కారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు 2వ వార్డు సంగివలస సచివాలయంలో వార్డు అధ్యక్షుడు పీతల వెంకటప్పరావు ఆధ్వర్యంలో 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు మరియు అధికార ప్రతినిధి శిల్లా కరుణాకర్ రెడ్డి చేతులు మీదగా వాలంటీర్స్ సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో....

సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి,చిప్పాడ వెంకటేష్, పట్నాల రాము, నమ్మి లక్ష్మణ, మేడ సూరి బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూడిమడకలో ఘనంగా

# చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు ఆద్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఆయన కార్యకర్తల సమక్షములో కేక్ కట్ చేసి చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి కావాలని ఆయనతో పాటు టిడిపి కార్యకర్తలు అమ్మవార్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నమల్ల కొండబాబు, మేరుగు వెంకటరావు, కాసారపు పోలరాజు, ఎస్ లక్ష్మణ, ఎరిపల్లి కోదండరావు, ఎరిపల్లి ముత్యాలు, ఉమ్మిడి కొండయ్య, చోడిపల్లి అప్పలరాజు, దాసరి శ్రీను, మేరుగు సత్తిబాబు, మేరుగు మహేష్, యజ్జల శ్రీరామ్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావణాపల్లి గిరిజన సంక్షేమ పాఠశాలలో ఫేర్‌వెల్



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం రావణాపల్లి గిరిజన సంక్షేమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఐదవ తరగతి నుండి పదో తరగతి వరకు కలిసి చదివి విడిపోతున్నందుకు చాలా బాధగా ఉందంటూ ఆటపాటలతో విద్యార్థినులు అలరించారు. హెచ్.ఎం.టి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థినిలు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ కూడా సత్యవతితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ నాయకుల బైక్ ర్యాలీ

చోడవరం : ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 75 వసంతాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా ఏపిటిఎఫ్ నాయకులు చోడవరంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. చోడవరం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నుండి వెంకన్న పాలెం వరకు ప్రధాన రహదారి మీదుగా సుమారు 200 మంది భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు టీ త్రినాథ్, జిల్లా సెక్రెటరీ ప్రసాద్, చోడవరం యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొల్లి శ్రీనివాసరావు, మహాలక్ష్మి నాయుడు, చీడికాడ, బుచ్చి పేట, మాడుగుల మండలానికి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




చోడవరంలో బైక్ ర్యాలీ చేస్తున్న ఏపిటిఎఫ్ నాయకులు

# ప్రభుత్వ ఉద్యోగులు వ్యాక్సిన్ వేయించుకోవాలి

## మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం : శరవేగంగా విస్తరిస్తున్న కరోనా వైరస్ పట్ల ఉద్యోగులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ హెచ్చరించారు.

ఈ సందర్భంగా...

ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు విధిగా కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు.

ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మాస్కులు ధరిస్తు భౌతిక దూరం పాటిస్తే కరోనాకు దూరంగా ఉండవచ్చునని అన్నారు.



# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయించారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పండితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా తెలంగాణ నేల మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

## నిరాడంబరంగా రాముడు కళ్యాణం




మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు పై వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం జరగాల్సిన శ్రీరామ నవమి ఉత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ తెలిపారు. మంగళవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆలయ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షులు పిళ్లా సూరిబాబు మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కరోనా సెకెండ్ వేవ్ తీవ్ర రూపం దాల్చుతున్న తరుణంలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం జరగవలసిన శ్రీ సీతారాముల కళ్యాణం భక్తులు లేకుండా ఆరు బయట కాకుండా ఏకాంతంగా ఆలయం వెనుక ఉన్న మండపం లో నిర్వహించడానికి, మరియు జరగవలసిన కళ్యాణం విందు (అన్నసంతర్పణ) కార్యక్రమం రద్దు చేసినట్లు తెలిపారు, కావున భక్తులు గమనించవలసినదిగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గున్నారు.

## జాతీయ విశిష్ట ఉగాది ప్రతిభా పురస్కారం



మద్దిలపాలెం : సాహిత్యరత్న అయ్యల సోమయాజుల ప్రసాద్ .రసాయనశాస్త్ర విశ్రాంతశాఖాధిపతి. బి.వి.కె. కళాశాల. విశాఖపట్నం కు కవికోకిల అంతర్జాల సాహితీ వేదిక బహుభాషా కవి సమ్మేళన సందర్భంగా శ్రీ గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ మరియు ఎస్వీఆర్ స్టూడియో మంథని వారు సంయుక్త ఆధ్వర్యంలో''సాహిత్య ప్రావిణ్య'' బిరుదుతో పాటు, జాతీయస్థాయి ఉగాది పురస్కారం 2021 ను కవిరత్న దూడపాక శ్రీధర్ గారు వ్యవస్థాపకులు, ఎస్వీఆర్ వెంకటేష్ ఉపాధ్యక్షులు అందచేసి ఘనంగా సత్కరించారు. సాహితీమిత్రులు, అభిమానులు అభినందనలు తెలియచేసారు.

## బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ టిక్ టాక్ స్టార్ కు రిమాండు

### - వివరాలు వెల్లడించిన ఏసిపి ప్రేమ్ కాజల్



విశాఖపట్నం : ఇటివలే టిక్ టాక్ ద్వారా మంచి పాపులారిటీ తెచ్చుకున్న 'ఫన్ బకెట్ భార్గవ్ చేసిన మోసం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈమేరకు "దిశ " ఎసిపి ప్రేమకాజల్ మంగళవారం సాయంత్రం కమిషనరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొత్తవలసకు చెందిన చిప్పాడ భార్గవ్ అలియాస్ 'ఫన్ బకెట్' భార్గవ్ టిక్ బాక్ లో వీడియోలు చేసి మంచి పాపులారిటీ సంపాదించుకున్నాడు. ఈక్రమంలో వేపగుంట సింహపురి కాలనీలో తల్లితో కలిసి ఉండే 14 ఏళ్ల బాలికకు టిక్ టాక్ వీడియోలు చేయడమంటే చాలా ఇష్టం. ఆ బాలికతో భార్గవ్ పరిచయం పెంచుకున్నాడు. తనతో టిక్ టాక్ చేసే అవకాశం ఇస్తానని, నిన్ను కూడా ఫేమస్ చేస్తానని నమ్మించాడు. అన్నా చెల్లి అని పరస్పరం పిలుచుకోవడంతో ఆ బాలిక భార్గవ్ ను మరింత నమ్మింది. అతను చెప్పే మాయమాటలను పూర్తిగా విశ్వసించింది. టిక్ టాక్ లో ఇతర మీడియాలో అవకాశాలు ఇప్పస్తానని బాలిక ను భార్గవ్ లైంగికంగా వాడుకున్నాడు.

ఆ బాలికను మొదట చెల్లి అని పిలిచి తర్వాత ప్రేమిస్తున్నానని వెంట పడినట్టు ఏసిపి ప్రేమ్ కాజల్ తెలిపారు. నో చెప్పిన వినకుండా దుస్తులు మార్చుకుంటున్నప్పుడు పోటోలు ఉన్నాయంటు బెదిరించి లోబర్చుకునట్టు ఆమె తెలిపారు. గర్భం రావడంతో బాలిక తల్లి గమనించి స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. నిందితుడు భార్గవ్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి హైదరాబాదు సమీపంలోని రంగారెడ్డి జిల్లాలో అతన్ని అదుపులోకి తీసుకొని సెల్ ఫోన్ కారును స్వాధీనం చేసుకుని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు ఆమె వెల్లడించారు.

సోషల్ మీడియాలో ఎవరిని పడితే వారిని నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఎవరైన ఆ బాలిక ఎవరు ఎక్కడ ఉంటుంది ఎం చేస్తుంది అంటు వివరాలు కోసం షోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తులో చురుగ్గా పని చేసిన దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పాపారావు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

## బంగారంపేట వాలంటీర్‌కు సేవారత్న అవార్డు



వాలంటీర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

కొయ్యూరు: చింతపల్లిలో జరిగిన ఉత్తమ వాలంటీర్ల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బంగారుపేట వాలంటీర్ శంకర్‌కు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు వైసిపి నాయకులు బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి : నవమి రా.7.07; ఆశ్లేష రా.3.31; వ.సా.4.08ల 5.48.

బుధవారం 21-04-2021

**మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

### సంకీర్తన

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.


**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణదేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్... వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రితమవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి



చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# కరోనాతో పరవాడ అంధ్రప్రభ విలేఖరి ప్రకాష్ మృతి



పరవాడ : కరోనాతో ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి ప్రకాష్ మృతి చెందారు. ఈయన మృతి పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్ రాజ్, వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు, పరవాడసర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, 79వ వార్డు వైసిపి నాయకులు కాసు అంజిరెడ్డి, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ జడ్పిటిసి సభ్యులు పైలజగన్నాధరావు, అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, తాణాం సర్పంచ్ కన్నూరుదేవి, నాయుడు పాలెం సర్పంచ్ కూండ్రపు సీతా రామయ్యు వరలక్ష్మి, టిడిపి జడ్పిటీసి అభ్యర్ధి అట్టా సన్యాశి అప్పారావు, జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్య దర్శి వియ్యపు చిన్నా, చుక్క రవి కుమార్, కూండ్రపు తాతాజీ, కన్నూరుశ్రీను, బూస అప్పలరాజు, పైల చిన అక్కు నాయుడు మరియు మండలములో గల పత్రికావిలేఖర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వాహణలో జర్న లిస్టులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నంరెడ్డీ అధీప్‌రాజ్ హితవు పలికారు.

# శవాలపై మరమరాలు ఏరుకునే స్థాయికి భూకబ్జా దారులు

## కాట్రేనికోనలో శ్మశాన వాటికకు వెళ్లేదారి కబ్జా



శ్మశాన వాటికకు వెళ్లే దారిని కబ్జా చేసి ఫెన్సింగ్ వేసిన దృశ్యం

కాట్రేనికోన : కాట్రేనికోనమండలం లో ఉప్పుకాలువ వద్ద శ్మశాన వాటికకు వెళ్లే దారి ఎన్నో ఏళ్లుగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ దారి కబ్జా కు గురైంది. దీంతో ప్రజలు శ్మశాన వాటికి వెళ్లే దారి తక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకూ కాట్రేనికోన లో ప్రభుత్వ భూములను, స్థలాలను కబ్జా చేయడం చూశాము. కానీ శవాన్ని పూడ్చి, దహనం చేసే శ్మశాన వాటికను కూడా కబ్జా చేసి శవాలపై మరమరాలు ఏరుకునే రకం అనిపించుకున్నారు. కబ్జా దారులు. ఇటువంటి సంఘటనలు సిగ్గు చేటు కాగా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

అయితే గతంలో స్థంబాలు వేసినప్పుడు డ్రయిన్స్ ఎఈ ను వివరణ కోరగా కబ్జా కు గురైన శ్మశాన వాటిక సంఘటన పై చర్యలు తీసు కుంటామని వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కాట్రేనికోన లో ప్రజలు కోరుతున్నారు.

# కాలువలో పూడికలు తొలగింపు



భీమునిపట్నం : జీవిఎంసి డివిజన్ 3వ వార్డు కృష్ణా కోలనీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు స్థానికు లతో కలసి పలు సమస్యలను గుర్తించి. స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం...

గంటా నూకరాజు జోనల్ కమిషనర్ తో మాట్లాడి జేసీబీని రప్పించి కాలువలో పేరుకు పోయిన చెత్తాచెదారంను బయటకు తీయిం చారు.

ఈ కార్యక్రమంలో రేగాని రవి, కె.బి.రామ శర్మ, పి.రమేష్, రాజేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధి కిషోర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరుకు : అరకువేలి మండలం రోడ్డులో జరిగిన ప్రమాదంలో మరణించిన సమర్ధి కిషోర్ మృతి దేహాన్ని వాళ్ళ స్వగ్రామం కు వెళ్లి పూల మాలవేసినీవాలర్పించారు.కిషోర్ పవిత్ర ఆత్మ కి శాంతి కలగాలని కోరుకున్నారు. కిషోర్ కుటుం భానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మాజీ ఎస్టి ఎస్సీ కమీషన్ సభ్యుడు అబ్రహం, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ బాబురావు, జెడ్పీటీసీ అభ్యర్థి అరుణ కుమారి, పెదలబుడు సర్పంచ్ దాసు బాబు, దరెల సర్పంచ్ పాండు రంగ స్వామి, బాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు, అండిబా సర్పంచ్ సత్యనారాయణ, దొన్ను దొర, అమ్మన్న, అప్పాలు, శశి భూషణ్ నాయుడు, మురళి, సాగర్, కళ, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి బార్ ఆసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్.జనార్ధనరావు



భీమునిపట్నం : భీమిలి బార్ అసోసియేషన్ ఎన్నికలు భీమునిపట్నం కోర్టు ఆవరణలో జరిగినవి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ గా ఎస్ వాయునందన రావు వ్యవహ రించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్. జనార్ధన రావు ఉపాధ్యక్షునిగా కె.మురళికృష్ణ, సెక్రెటరీగా ఎం.వెంకటేష్ పాత్రుడు జాయింట్ సెక్రటరీగా బోర సూర్య ప్రకాష్ రెడ్డి, కోశాధికారిగా ముమ్మిడి శెట్టి సునీల్ ఎన్నికైనారు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బి.అప్పల రాజు, టి.రామదాసు, వి.అరుణ కుమారి లు ఎన్నిక య్యారు. ఈ విషయం ఎలక్షన్ ఆఫీసర్ ప్రకటించారు.

# ప్రతిష్టంభన తొలగించి సానుకూల వైఖరిని ప్రదర్శించాలి



గాజువాక: స్టీల్ కార్మికుల వేతన ఒప్పందం పై యాజమాన్యం ప్రతిష్టంభనను తొలగించే సానుకూల వైఖరిని ప్రదర్శించాలని స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు అయోధ్య రామ్ ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. స్టీల్ కార్మికుల వేతన ఒప్పందం పై దేశవ్యాప్తంగా మే 6 జరిగే సమ్మెలో భాగంగా స్టీల్ అఖిలపక్షల ఆధ్వర్యంలో మంగళవారం ఉన్నత యాజ మాన్యానికి సమ్మె నోటీసును ఆయన కార్యా లయంలో అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మాట్లాడుతూ గడిచిన వేతన ఒప్పందం లో జరిగిన విధంగానే 17 శాతం ఎంజిబి ని ఇవ్వాలని ఆయన వివరించారు. అదేవిధంగా ఒప్పంద కాలపరిమితి ఐదు సంవత్సరాలకు మించి రాదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కరోనా రెండో దశ విజృంభిస్తోందని తద్వారా నిత్యావసరాల ధరలు కార్మికులకు అందుబాటులో లేవని ఆయన తెలియజేశారు. వేతన కాలపరిమితి ముగిసింది నాలుగు సంవత్సరాలు దాటుతున్న ప్రతి చిన్న విషయానికి యాజమాన్యం ప్రతిష్టంభన సృష్టిస్తూ తాత్సారం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ,యాజమాన్యం అవరోధాలను నివారిస్తూ సానుకూలంగా స్పందించి వేతన ఒప్పందం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వైటీ దాస్ మాట్లాడుతూ కావాలనే యాజమాన్యం కుంటి సాకులు చూపుతూ వేతన ఒప్పందం పై తాత్సారం చేస్తోందని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఒకపక్క ప్రభుత్వం ఈ పరిశ్రమలను కారుచౌకగా తన తాబేదార్ల కు కట్ట పెడుతోందని ఆయన వివరించారు. వాటిని ప్రతిఘటిస్తూ నే కార్మిక వర్గానికి న్యాయంగా సంక్రమించిన వేతన ఒప్పందాలపై కూడా పోరాటం చేయడానికి ఉసిగొల్పుతోందని ఆయన తెలిపారు. కనుక ఈ పరిస్థితుల్లో పోరాటం తప్ప వేరే మార్గం కానరావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం సమస్య పరిష్కారం కోసం ఆలోచించాలి లేనిపక్షంలో కార్మిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ మా మంచితనాన్ని చేతకానితనం గా భావిస్తే మా పోరాటం ద్వారా ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు గణపతి రెడ్డి, దొమ్మేటి అప్పారావు, వై మస్తానప్ప, దాలినాయుడు, కరణం సత్యారావు, విళ్ళ రామోహన్ కుమార్, సురేష్ బాబు, సిహెచ్. సన్యాసిరావు, వరసాల శ్రీనివాసు, జగదీష్, రామ్ కుమార్, రామస్వామి, ఉగ్రం పాల్గొన్నారు.

# కరోనా మరణాలు దృష్ట్యా...

# అంగన్వాడీ కేంద్రాలకు వెంటనే శెలవులు ఇవ్వాలి

## చనిపోతే కనీసం భీమా సౌకర్యం లేని దుర్భరమైన పరిస్థితి నుండి విముక్తి ఇవ్వండి




విశాఖ జిల్లా (నర్సీపట్నం) : కరోనా మరణాలు విపరీత శాతంలో విస్తృతి నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు వెంటనే సెలవు ఇవ్వాలని అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ. రాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా నిర్వహించి కార్యాలయం లో ఉద్యోగికి వినతిపత్రం అందించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి సిడిపిఓ జి.వి.రమణ కు మరొక వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. చనిపోతే కనీసం బీమా సౌకర్యం లేని దుర్భరమైన పరిస్థితిలో అంగన్వాడీ సిబ్బంది పనిచేయాల్సి రావడం చాలా దారుణం అని అన్నారు. ఇటీవల చనిపోయిన ఇద్దరు హెల్పర్ ల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. మినీ కేంద్రాల్లోని వర్కర్ల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది అన్నారు. ఒక్కరే పిల్లలను తీసుకురావడం.... వారే కాపలాకాయడం.... ఒక్కరే వంట చేయడం..... ఒక్కరే చదువు చెప్పాల్సి రావడం అన్యాయమైన బానిస చర్యగా ఉందని పేర్కొన్నారు. ఏడాది క్రితం నుండి రిటైర్ అయిన వారికి సదరు రిటైర్మెంట్ బెనిఫిట్ నేటికీ అందలేదన్నారు. కనీసం భీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామన్నారు. ఏ ఇంటిలో ఎవరికి కరోనా ఉందో తెలియ లేని పరిస్థితుల్లో ప్రతి ఇంటి నుండి చిన్నారులు తీసుకువచ్చే ఈ క్రమంలో వెంటనే అంగన్ వాడీ కేంద్రాలకు శెలవులు ఇప్పించి ఇంటికి పౌష్టిక ఆహారాన్ని అందించే కార్యక్రమం (టి హెచ్ ఆర్) పై ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నర్సీపట్నంలో కరోనా నేపథ్యంలో రెండు కేంద్రాలు మూత పడ్డాయి అన్నారు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రుల ఆసక్తి చూపడం లేదన్నారు ఇకనైనా ప్రభుత్వం వెంటనే సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు యన్ మణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు చీడిగుమ్మల సత్య పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వీరందరికీ విధిగా శానిటైజర్ మాస్క్ ను పంపిణీ చేయడం గమనార్హం.

# హెచ్‌పిసిఎల్ సర్వీస్‌క్యూతో ఈఓఐ మధ్య ఒప్పందం



విశాఖపట్నం : మొబైల్ పెట్రోల్ పంపులను ఉపయోగించి డీజిల్ ఇంటింటికి డెలివరీ చేయడానికి ఒప్పందాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) గుర్తించిన స్టార్టప్‌ల నుండి ఆసక్తి వ్యక్తీకరణలకు (ఇఓఐ) హెచ్‌పిసిఎల్ పిలుపునిచ్చింది. సర్వీస్‌క్యూ ప్రైవేట్ లిమిటెడ్, ఇది స్టార్టప్ ఇండియా గుర్తింపు పొందిన సంస్థ, దాని ప్రమోటర్ జి.వి.సుందర్ ప్రాతినిధ్యం వహిస్తుంది. మంగళవారం హెచ్‌పిసిఎల్‌తో ఈఓఐ పై సంతకం చేసింది. హెచ్‌పిసిఎల్ సీనియర్ రీజనల్ మేనేజర్ రవి శంకర్ పమ్మి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రమోటర్ మిస్టర్ జి.విజయ్ సుందర్‌తో మాట్లాడుతున్నప్పుడు, ఈ ఇఓఐతో తమ డోర్ స్టెప్‌లో హై వాల్యూ ఎనర్జీ వినియోగదారులకు హై స్పీడ్ డీజిల్‌ను విక్రయించే లైసెన్స్ ఉంటుందని చెప్పారు. దీని ద్వారా ఇంధన వ్యవస్థాపకుడిగా ఎదగడానికి భారీ అవకాశం ఉంది. అధిక విలువలు కలిగిన ఇంధన వినియోగదారులకు కొన్ని ఉదాహరణలు డిజి సెట్, అగ్రిక్యూచర్ పంపులు, రైస్ మిల్లులు, పరిశ్రమలు, హెవీ డ్యూటీ రవాణా వాహనాలు మొదలైనవి. ప్రారంభ రోజుల్లో ఈ అధిక విలువ కలిగిన శక్తి వినియోగదారులు పెట్రోల్ పంపుల నుండి బ్యారెల్‌పై చమురును బారెల్‌పై తీసుకురావడానికి ఉపయోగించారు, ఇవి ఖరీదైనవి మరియు అసురక్షితమైనవి. ప్రాక్టీస్ చేయండి కానీ ఇప్పటి నుండి మేము పెట్రోల్ స్టేషన్ వద్ద లభించే అదే ధర కోసం హై స్పీడ్ డీజిల్‌ను జస్ట్ ఫోన్ కాల్‌తో వారి డోర్ స్టెప్‌కు అందిస్తాము. ఈ ఎనర్జీ వినియోగదారులు స్టాండ్ ఒంటరిగా పంపుకు ప్రయాణించడానికి ఖర్చు చేయాల్సిన సమయం మరియు డబ్బు ఆదా చేయవచ్చు.

సర్వీస్‌క్యూ 100 మొబైల్ డీజిల్ డెలివరీ వాహనాలను కొనుగోలు చేయడానికి యోచిస్తోంది. ఈ కొత్త వెంచర్ ద్వారా నేరుగా 120 మందికి ఉపాధి కల్పిస్తాము. ప్రారంభంలో మేము విశాఖపట్నం, రాజమండ్రి మరియు కాకినాడలో మా ఆపరేషన్లను ప్రారంభిస్తున్నాము. మా మొబైల్ డీజిల్ డెలివరీ వాహనాలు జూన్ చివరి నాటికి పనిచేయడం ప్రారంభిస్తాయి. మేము సోషల్ ఎంట్రప్రెన్యూయర్ సంస్థ కాబట్టి, ఎవరైనా ఓఎంసితో ఇంధన డెలివరీ స్టార్టప్‌ను ఎలా సెటప్ చేయాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉంటే మేము సమాచారంతో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాము. వారు మా సోషల్ మీడియా పేజీ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

# సత్యదేవుని అంతరాలయం ధర పెంపు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో పలు అభివృద్ధి పనులకు సోమవారం రత్నగిరి పై ప్రకాష్ సదన్ సత్రం లో దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలక మండలి సభ్యులు ఆమోదం తెలిపారు. ఇందులో ప్రధానంగా శ్రీ స్వామివారి అంతరాలయ దర్శనానికి ప్రస్తుతం ఉన్న రూ.100/- టికెట్ ధర ను రూ.200/- కు పెంచి భక్తులకు అంతరాలయ దర్శనం తో పాటు 150 గ్రాములు శ్రీ స్వామివారి బంగీ ప్రసాదము ను ఇచ్చుటకు ధర్మకర్తల మండలి ప్రతిపాదన.గోదుమ రవ్వ ప్రసాదం ప్రస్తుతం 125 గ్రాములు ఉన్న దానిని 150 గ్రాముల కు పెంచి రూ.20/-కు విక్రయించుటకు ప్రతిపాదన, వ్రత పురోహితులకు ప్రస్తుతం టిక్కెట్టు ధర పై ఇస్తున్న కమీషన్ ను 30 శాతం నుండి 40 శాతానికి పెంచేందుకు ప్రతిపాదన,అలాగే వ్రత పురోహితుల పారితోషికము నెలకు 5 వేలు నుండి రూ.7,500/- వరకు పెంచుట కొరకు,స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితుడు,ప్రస్తుతం దేవస్థానం వైదిక కమిటీ సభ్యులుగా ఉన్న నాగాభట్ల.కామేశ్వర శర్మ ను దేవస్థానం ముఖ్య సలహాదారునిగా ఐదు సంవ త్సరము ల పాటు కొనసాగిస్తూ పాలక మండలి ప్రతిపాదన,సత్యదేవ అతిధి గృహం వద్ద రూ.5.45 లక్షల తో టాయిలెట్లు నిర్మాణానికి,రూ.6.60 లక్షల తో పడమర రాజగోపురం సమీపంలో వ్యు పాయింట్ వద్ద జీఐ షీట్లతో షెడ్డు నిర్మాణానికి,ఆగమ పాఠశాల సిబ్బందికి వేతనం నెలకు రూ.10 వేలు పెంచుటకు.రెండో ఘాట్ రోడ్డు ఆర్చి గేటు మరియు జాతీయ రహదారి ప్రక్క నున్న రెండు ఆర్చి గేట్లకు రూ.4.25 లక్షలతో రంగులు వేయుటకు,అదేవిధంగా సత్యగిరి కొండపై 700 గజాల స్థలంలో డోనార్ అతిది గృహం నిర్మాణానికి అల్లురి.రామ్మూర్తి రాజు ముందుకు రావడంతో అనుమతులను కమీషనర్ కు పంపించుటకు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వి.త్రినాధరావు,రమేష్ బాబు, పిఆర్వో కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనపల్లి విఆర్వో మృతి



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం గెద్దనపల్లి విఆర్వో దార్ల వెంకటేశ్వరరావు కుగతంలో కాత్రేనికోన గేట్ సెంటర్ లో మేక అడ్డురావటంతో ప్రమాదం సంభవించింది. అనంతరం కాకినాడ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ,ఊర్చారు. అయితే చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించడంతో కాత్రేనికోన రెవెన్యూశాఖ దిగ్భ్రాంతికి గురయ్యారు.

## కిషోర్ అంతిమయాత్రలో
# ఎమ్మెల్యే కన్నీటి వీడ్కోలు?



అరకులోయ : మండలంలోని పేదలకు పంచాయితీ పాండురంగని గ్రామానికి చెందిన సమ్మారెడ్డి కిషోర్. 33 ఆదివారము రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం యావత్ నియోజకవర్గ ప్రజలకు కలిచివేసింది కిషోర్ అంతిమ యాత్ర కు హాజరైన అరకు ఎమ్మెల్యే పాల్గొన్న ఆయన పార్థీవ దేహానికి నమస్కరించి పూలదండలతో నివాళులు అర్పించారు నిండు యవ్వన ప్రాయంలో దేహం చాలించిన కిషోర్ అందనంత దూరం వెళ్ళిన సంఘటన ను జీర్ణించుకోలేని ఎమ్మెల్యే కన్నీటి పర్యంతమయ్యారు అనంతారం దుఃఖ సముద్రం లో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన వారికి తన ప్రగాఢ సానుభూతిని అందించారు కుటుంబానికి ఎప్పుడు మా సహాయ సహకారాలు అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో భూస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## షిర్డీసాయి ఆలయంలో
# ప్రత్యేక పూజలు

భీమునిపట్నం : శ్రీ రామనవమి సందర్భంగా నేడు స్థానిక షిర్డీసాయి ఆలయంలో షిర్డీసాయి సేవాసమితి ఆధ్వర్యంలో. పూజలు నిర్వహించనున్నట్లు షిర్డీసాయి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అంపోలు శేషగిరి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే దేవాలయ 30 వ వార్షకోత్సవం కూడా ఈ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై మధ్యాహ్నం 12గంటలకు హారతి,ప్రసాద వితరణ అదేవిధంగా సాయంత్రం 3గంటలకు పల్లకీ ఉత్సవం,సాయంత్రం హారతి, చందనోత్సవం, భజన కార్యక్రమాలు, రాత్రి 9గంటలకు శేషహారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# హెచ్ఎంకు కరోనా
## ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని తామరం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు చదువుతున్నారు. స్వల్ప అనారోగ్యంతో ఉన్న హెచ్ఎం కరోనా నిర్ధారణ పరీక్ష చేయించుకోగా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

# ఐదు కరోనా పాజిటివ్ కేసులు నమోదు

గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేట పిహెచ్సి పరిధిలో ఐదు కరోనా కేసులు నమోదైనట్టు వైద్యాధికారి వాసిరెడ్డి ప్రణతి తెలిపారు. కొంగసింగిలో 16 ఏళ్ల యువకుడికి, కేడిపేట ఆర్ఎంపి వైద్యుడికి, సిహెచ్.నాగాపురం 15 ఏళ్ల యువతికి, బంగారంపేట 65 ఏళ్ల వృద్ధురాలికి, 46 ఏళ్ల మహిళలకు కరోనా పాజిటివ్ కేసులు వచ్చాయి. వీరందరి ప్రస్తుతం హోం క్వారంటైన్‌లో ఉంచారు.

## డౌనూరులో గట్టెక్కిన
# తాగునీటి కష్టాలు



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో పాతడౌనూరు గ్రామంలో తాగునీరు కష్టాలు గట్టు ఎక్కాయి. సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో బోరును ఆ గ్రామ పంచాయతీ నాయకులు కొట్టించారు. గ్రామంలో బోర్ కొట్టడంతో గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ కన్వీనర్ పాట్టిక పోతురాజు, సురేష్ పట్నాయక్, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ పై
## ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశ వర్కర్లదే
### దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి...



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆశ వర్కర్ లతో విస్తృత సమవేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా వైరస్ రెండో దశ ప్రజలకు అప్రమత్తం చేయాలని గ్రామ స్థాయి లో కరోనా వ్యాధి వల్ల జరిగే ప్రాణ నష్టం పై ప్రజలలో చైతన్యం తేవాలని ప్రతి ఒక్కరికి మాస్క్ పెట్టుకోవాలని పరిశుభ్రతను పాటించాలని అనవసరంగా బయట వేరే ప్రదేశాలకు ప్రయాణాలు చేయకూడదని భౌతిక దూరం పాటించాలని తినే ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని ఎవరికి తల నొప్పి దగ్గు జలుబు వచ్చిన ఆశ వర్కర్ లు స్పందించి వైద్యుల దృష్టికి తీసుకు వెళ్లాలని ప్రజా ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు పంచాయితీ కార్యాలయం లో సమాచారం అందించాలని ఈ సందర్భంగా పంచాయితీ ఆశ వర్కర్ లను సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు.

ఈ కార్యక్రమంలో...

వి.అర్.ఓ సూర్య నారాయణ, వి.అర్. ఏ లోహితను, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# గోవాడ లో కారు ఢీకొని మహిళ మృతి

చోడవరం : మండలంలోని గోవాడ ప్రధాన రహదారిలో మంగళవారం మధ్యాహ్నం కారు ఢీకొని చోడవరం కోపరేటివ్ కాలనీకి చెందిన అల్లంకి విజయలక్ష్మి (38) అనే మహిళ మృతి చెందింది.

ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయం అయింది. హుటాహుటిన చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతిచెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చోడవరం ఎస్ ఐ అట్టాడ వి భూషణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రమాదకర 'కరోనా' బారిన పడకండి
## ఇంటింటికి వెళ్లి మాస్కులు పంపిణీ చేసిన వివేకానంద సంస్థ..

విశాఖపట్నం : 'కరోనా సెకండ్ వేవ్' అత్యంత ప్రమాదకరంగా మారిందని, ప్రతీ ఒక్కరూ కరోనా బారిన పడకుండా.. అత్యంత అప్రమత్తంగా ఉండాలని శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ విజ్ఞప్తి చేసింది. కరోనా బారిన పడకుండా ప్రజలను రక్షించేందుకు వివేకానంద సంస్థ మరో బహుత్తర సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కరోనా నిబంధనలు పాటిస్తూ.. నిరుపేదలు ఉండే వాడల్లో..

సంస్థ సభ్యులు మాస్కులు పంపిణీ చేస్తున్నారు. వన్‌టౌన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి సంస్థ సభ్యులు మాస్కులు అందజేశారు. వారికి కరోనా పై అవగాహన కల్పిస్తున్నారు. 'కరోనా'..సెకండ్ వేవ్.. అత్యంత ప్రమాదకరంగా ఉందని,ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, తప్పనిసరిగా..''మాస్కు'' ధరించాలని, 6 అడుగులపైనే.. 'భౌతిక దూరం' పాటించాలని, 'సబ్బు' లేదా 'శానిటైజర్'తో తరుచూ చేతులను శుభ్రం చేసుకోవాలని, తప్పనిసరైతేనే.. బయటికి వెళ్లాలని, తిరిగి వచ్చిన తర్వాత.. 'స్నానం' చేసి ఇంట్లోకి వెళ్ళాలని చెబుతున్నారు.

## చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా
## స్వీట్లు పంపిణీ చేసిన సీనియర్ నాయకురాలు ఈతలపాక సుజాత

విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ 55వ వార్డ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారంపుట్టిన రోజు సందర్భంగా 55వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద సీనియర్ నాయకురాలు ఈతలపాక సుజాత కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో..

టి.నగేష్, డి.వెంకటరావు, ఎమ్ఎస్ నారాయణ, సిహెచ్. వంశీ, జి.వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, శ్రీకాంత్, పావని, దేవి, అప్పలర్సమ్మ, చిన్నమ్మ, అరుణ, వర, సత్యవతి, గీతాశ్రీ, చిన్ని, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# వార్డు వైసీపీ నాయకులు దొడ్డి బాపు ఆనంద్
# 31వ వార్డు పర్యటన

విశాఖపట్నం : దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు 31వ వార్డు వైసిపి నాయకులు దొడ్డి బాపు ఆనంద్ వార్డు పర్యటన భాగంగా...

కనకల వీధిలో 40 రజక కుటుంబాలకు శిథిలా వ్యవస్థ ఉన్న దోబీ కానా సమస్యపై సందర్శించడం జరిగింది. తక్షణమే స్పందించి దొడ్డి బాపు ఆనంద్ రజక సంఘం పెద్దలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి పునర్ నిర్మాణం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కార్పొరేటర్ సాయి లక్ష్మీ, విశాఖ రజక సమాఖ్య సంఘం ప్రెసిడెంట్ రాము మాస్టర్, ఉపాధ్యక్షులు వేమలవలస రమణ, సంఘం పెద్దలు అప్పారావు, మంగ రాజు, శంకర్, సింహాచలం ,పైడమ్మ వైసిపి నాయకులు పెంటకోట నాగరాజు, పెంటకోట బాబురావు, కర్రి ధనలక్ష్మి, కండిబోటి నవీన్, పిలక దుర్గా, రాజబాబు తదితర సీనియర్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లు, అధ్యాపకులుని ప్రభుత్వం ఆదుకోవాలి

భీమునిపట్నం. : కరోన విజృంభిస్తున్న నేపథ్యంలో స్కూల్స్, కాలేజీ లు మూసివేసినందున రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, లెక్చరర్లు మరోసారి తీవ్ర ఇబ్బందులు కు గురికానున్నారనీవారిని ప్రభుత్వం ఆదుకోవాలనీ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్లు అధ్యక్షులు వాండ్రసి సతీష్ ప్రభుత్వం ని కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది కరోనా కారణంగా ప్రైవేటు టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, లెక్చరర్ లు చాలా దుర్భర పరిస్థితులు గడిపినట్లు తెలిపారు. అదే విధంగా ఈఏడాది కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వారికి రూ.5వేలు, నిత్యావసర వస్తువులు అందించాలనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్లు ప్రతినిధులు, అరుణ్, నవీన్, టీచర్స్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ
## జీవీఎంసీ చేసిన తీర్మానంనకు హర్షం

*ఉక్కునగరం 78వ కార్పొరేటర్ డా॥బి గంగారావు*

విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీ కరణను వ్యతిరేకిస్తూ జీవీఎంసీ చేసిన తీర్మానం ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కి పంపినందుకు సీపీఎం గ్రేటర్ విశాఖనగర కమిటీ కార్యదర్శి, ఉక్కునగరం 78వ కార్పొరేటర్ డా॥బి గంగారావు హర్షం తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను 100 శాతం ప్రయివేట్ పరం చేయాలనే కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 9 న జరిగిన జీవీఎంసీ తొలి సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీ కరణ వల్ల 20లక్షల ప్రజల జీవితాలు దుర్భరమవుతాయని, విశాఖ అభివృద్ధి దెబ్బ తినటంతో పాటు జీవీఎంసీ కూడా ఆర్థికంగా ప్రమాదంలో పడుతుందని కౌన్సిల్ అభిప్రాయ పడింది. తక్షణం నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలని, దీనిని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని, సొంత ముడి ఇనుప ఖనిజ గనులు కేటాయించాలని, ఉక్కు నిర్వాసితులకు వెంటనే పర్మి నెంట్ ఉద్యోగాలు కల్పించాలనే జీవీఎంసీ కౌన్సిల్ డిమాండ్ని కేంద్ర బీజేపీ వెంటనే అంగీకరించి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అసెంబ్లీ సమావేశం జరిపి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని కోరుచున్నాను.



కౌన్సిల్ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపి నందుకు మేయర్,కమిషనర్ కి మరియు తీర్మానానికి మద్దత్తు ఇచ్చిన అన్ని పార్టీల కార్పొరేటర్స్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## కోవిడ్ నిభందనలు పాటిస్తూ
# శ్రీరామనవమి వేడుకులు చేపట్టాలి
## కళ్యాణం వద్దు... దర్శనమే ముద్దు

**పరవాడ సిఐ ఉమామహేశ్వరరావు**



పరవాడ: సీతారాముల కళ్యాణము వద్దు..దర్శనమే ముద్దు అని పరవాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఉమా మహేశ్వరరావు తెలిపారు.కోవిడ్ మహమ్మారి సెకండ్ వే విలయతాండవం చేస్తున్న వేళ మండలములో కోవిడ్ నిభందనలు పాటిస్తూ శ్రీరామనవమి వేడుకులు చేపట్టాలి అని అయన అన్నారు. మంగళవారము అయన విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ మండలములో శ్రీరామనవమి వేడుకులు కరోనా నిభందనలు పాటిస్తూ రాములువారిని దర్శించుకోవాలి కోరారు. సీతారాముల కళ్యాణం ఎవ్వరు చేపట్ట కూడదు అని తెలిపారు. భక్తులు అందరూ మాస్కులు తప్పనిసరిగా దరిస్తూ భౌతిక దూరము పాటించి శ్రీరాములు వారిని దర్శించుకోవాలి అని సిఐ ఉమా మహేశ్వరరావు కోరారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో
## ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు చంద్రబాబు నాయుడు బర్త్ డే వేడుకలు మరియు కేకు కట్ చేయడం జరిగింది. విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్. ఎండి నజీర్ సిహెచ్ పట్టాభి రామ్, చిక్కాల విజయ్, రాజమండ్రి నారాయణ, పైల ముత్యాలనాయుడు, డా.విల్లూరి చక్రవర్తి, మొల్లి లక్ష్మిణ, వండరాసి అప్పలరాజు, గోడి విజయలక్ష్మి, నొల్లి నూకరత్నం, సర్వసిద్ధి అనంతలక్ష్మి, సతివాడ శంకర్రావు, ఇతల పాక సుజాత, ఎర్నాకులం జగదీష్, బైరెడ్డి పోతం రెడ్డి, సనపల పాండురంగారావు, దాసరి సత్య నారాయణ, కాళ్ల శంకర్, సీఎం రమణ, జైరాజు జాన్ బుచ్చ రాంరెడ్డి, గణగల్ల సత్య, చిన్న, అబ్దుల్ అనీఫ్, పొడుగుకుమార్, సురేష్, ఊరుకుటి పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి
### సమస్యలపై వినతిపత్రం అందజేసిన
### 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్‌రావు

విశాఖపట్నం : జివియంసి కమిషనర్‌ని 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఫైర్ స్టేషన్ వారు ఎన్నో సేవలు అందిస్తున్నారని, అలాంటి వాళ్లకే తాగు నీటి కొళాయి లేదు.

వాళ్లకి ఎలాగైనా కొళాయి వేయాలని వినతి పత్రం అందించారు.

# రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొడాలి నాని
## - కోవిడ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచన



గుడివాడ : రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు . మంగళవారం మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీమహావిష్ణువు ఏడవ అవతారం శ్రీరాముడని అన్నారు. త్రేతాయుగంలోని వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి , పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడు జన్మించాడన్నారు. ఆ మహనీయుని జన్మదినాన్ని ప్రజలు పండుగగా జరుపుకుంటారన్నారు. దేశ ప్రజలంతా సిరిసంపదలతో, సుఖ సంతోషాలతో ఉంటే అది రామరాజ్యమని హిందువుల విశ్వాసమన్నారు. మహాత్మాగాంధీ కూడా స్వాతంత్ర్య అనంతరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించారన్నారు. హిందువులకు ఆరాధ్యుడు శ్రీరాముడు అని, శ్రీరాముని దేవాలయం లేని ఊరు ఉండదన్నారు. శ్రీరామనవమి రోజున ఆలయ పండితులచే నిర్వహించే సీతారామ కళ్యాణానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుంటారన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ ఏడాది శ్రీరామనవమి వేడుకలను ఎవరికి వారు ఇంటి వద్దే వేడుకగా, భక్తితో జరుపుకోవాలని సూచించారు . కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ఈ వైరసకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖానికి మాస్క్ ధరిస్తూ సామాజిక దూరం పాటించాలన్నారు. తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు . అర్హులైన వారంతా వ్యాక్సిన్ కేంద్రాలకు వెళ్ళి వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ సురక్షితమని, ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల వైరస్ చైన్ ను విచ్ఛిన్నం చేయవచ్చన్నారు. కోవిడ్ -19 నియంత్రణ, నివారణలపై సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికపుడు సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 1 నుండి 9 వ తరగతి వరకు స్కూల్స్, హాస్టల్స్, కోచింగ్ సెంటర్లను మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. మాస్క్ తప్పనిసరి చేశారని, ధరించని వారిపై రూ.100 ల అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు. సినిమాహాళ్ళు, ఫంక్షన్ హాళ్ళు, కన్వెన్షన్ సెంటర్లు, హెరీటళ్ళలో భౌతికదూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ నిర్ధారణ అయిన వారి ప్రైమరీ కాంటాక్ట్ కు, కరోనా టెస్ట్ కోరుకున్న వారికి పరీక్షలు చేస్తున్నామన్నారు . అలాగే గ్రామాలు , వార్డుల్లో వాలంటీర్ల ద్వారా ఇప్పటికే సర్వే చేశామని , ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నా, లక్షణాలు కన్పించినా వెంటనే కరోనా పరీక్షలు జరుపుతున్నామన్నారు. రాష్ట్రంలో ధర్మబద్ధంగా పాలన చేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డికి శ్రీరాముడు అన్నివిధాలా అండగా ఉండాలని, కరోనా వైరస్ నుండి ప్రజలను విముక్తులను చేయాలని మంత్రి కొడాలి నాని ఆకాంక్షించారు.

# రామస్వామికి వెండి కిరీటాలు

## విశాఖ శ్రీ శారదాపీఠం బహూకరణ

## గుళ్ల సీతారామపురంలో అందజేత









విశాఖపట్నం : ధూప దీప నైవేద్యాలకు సైతం కటకటలాడుతున్న ఓ ఆలయ దుస్థితిని చూసి విశాఖ శ్రీ శారదాపీఠం స్పందించింది. ఆలయంలోని దేవతా మూర్తుల విగ్రహాలకు వెండి కిరీటాలను బహుకరించింది.

మంగళవారం ఉదయం పీఠం ప్రతినిధులు ఆయా కిరీటాలను ఆలయ వర్గాలకు అందజేసారు.

**వివరాల్లోకి వెళితే...** శ్రీకాకుళం జిల్లా రాజాం సమీప గుళ్ల సీతారామపురంలోని రామస్వామి ఆలయాన్ని ఇటీవల పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సందర్శించారు. హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా రామస్వామి ఆలయానికి వెళ్లిన స్వామీజీ అక్కడి పరిస్థితిని చూసి ఆవేదనకు గురయ్యారు. వేల ఎకరాల భూములు ఆలయానికి ఉన్నా అన్యాక్రాంతమైన విషయాన్ని స్థానికులు స్వామీజీ దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్వహణ కూడా కష్టంగానే ఉందని వివరించారు.

శతాబ్దాల చరిత్ర కలిగన రామస్వామి ఆలయ దుస్థితిని స్వయంగా చూడటంతో ఆ సమయంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి భావోద్వేగానికి లోనయ్యారు. ఆలయ ప్రాశస్త్యాన్ని, ఇపుడది ఎదుర్కొంటున్న దుస్థితిని తక్షణం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన పీఠాధిపతులు సీతారాముల విగ్రహాలకు పీఠం తరపున వెండి కిరీటాలను బహూకరిస్తామని ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు శ్రీరామనవమికి ముందుగానే వెండి కిరీటాలు పీఠం ప్రతినిధుల ద్వారా ఆలయ వర్గాలకు అందజేసారు. అంతకుముందు సీతా రాముల కోసం తయారు చేసిన కిరీటాలకు పీఠాధిపతులు పూజలు చేసారు. రాజశ్యామల అమ్మవారి సన్నిధిలో ఉంచి గుళ్ళ సీతారామపురం పంపారు. అలాగే శ్రీరామనవమి వేడుకల కోసం విశాఖ శ్రీ శారదాపీఠం తరపున పట్టువస్త్రాలను సైతం రామస్వామి ఆలయానికి పంపారు.

# సమస్యలపై నిరసన తెలిపే హక్కు ఉపాధ్యాయులకు ఉంది

## యుటిఎఫ్ మండల నాయకులు సబ్బారపు



అచ్యుతాపురం : సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపే హక్కు ఉపాధ్యా యులకు ఉందని, సమస్య లపై చేసే పోరాటాలను అణచివేయాలని ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వు లను రద్దు చేయాలని యుటి ఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూక రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సమ్మెలో, బంద్, పెన్ డౌన్, చాక్ డౌన్ వంటి నిరసన లలో పాల్గొనకూడదని ఉత్తర్వులు జారీచేయడం దారు ణం అన్నారు. ఆందో ళనలో పాల్గొన్న కాలాన్ని నో వర్క్, నో పే గా పరిగణిస్తామని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయా లని డిమాండ్ చేశారు.

## కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ విజృంభిస్తున్న సందర్భంగా

# ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ సమన్వయకర్త డాక్టర్ ఎమ్.నాగ మల్లేశ్వరి

విశాఖపట్నం : కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ విజృంభిస్తున్నవేళ ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని న్యూ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు,నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ సమన్వయకర్త డాక్టర్ ఎమ్.నాగ మల్లేశ్వరి అన్నారు.మంగళవారం న్యూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ టీపీటీ కాలనీ లోని మహా విశాఖ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు కరోనా పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఈ పాఠశాలలోని ఏభై మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారి చదువులు, బాగోగులు చూస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు చదువులో రాణించి తల్లి తండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. కరోనా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. గౌరవ అతిధిగా హాజరైన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ చైర్మన్ డాక్టర్ సాయిరమేష్ మాట్లాడుతూ కరోనా పై ప్రతి ఒక్కరు ప్రభుత్వ సూచనల ప్రకారం నడుచుకోవాలన్నారు. వినియోగదారుల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. స్కూల్ ప్రధానో పాధ్యాయులు డీ.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులకు సహాయపడుతున్న న్యూ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎమ్.నాగ మల్లేశ్వరి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మాస్కులు, అరటిపళ్ళు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు ప్రసాద్,ఇతర సిబ్బంది, న్యూ హెూప్ ఫౌండేషన్ కార్యకర్తలు నవీన్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

# విజేతలుకు బహుమతులు అందజేత

## ముఖ్య అతిథిగా తాడి కన్వీనర్ గోవింద్ హాజరు



పరవాడ : జివిఎమ్‌సి పరిదిలో తాడిగ్రామంలో జరిగిన తాడిప్రేమరిలెగ్వి19పైనల్ లో గెలిచీన విజేతలుకు బహుమతులును అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడివైసిపి కన్వీనర్ తాడిగోవింద్ హజరై అయన చేతులు మీదుగా మొదటి బహుమతిగా గెలిపోందిన బానుమతి టీమ్ కు 2వ బహుమతిగా గెలిపోందినగేమ్ బేన్ జన్ టీమ్ కు బహుమతులును అందజేసారు. అనంతరము అయన మాట్లడుతూ క్రీడలు మానశిక ఉల్లాసంతో పాటు శారీరదృడత్వాన్ని పెంపోం దించు కోవడానికి ఎంతగానో తోడ్పడుతాయనీ తెలిపారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం

# 22 రోజులకు రూ.58.91లక్షలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. గడచిన 22 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.58,91,830/-(యాభై ఎనిమిది లక్షల,తొంభై ఒక్క వేల,ఎనిమిది వందల ముప్పై రూపాయలు)రాగా బంగారం 14 గ్రాములు,వెండి 386 గ్రాములు,యుయస్ఏ కరెన్సీ 3 డాలర్లు,క్వార్టర్ సెంట్రల్ బ్యాంక్ 3 రియాల్స్,నేపాల్ రాష్ట్ర బ్యాంక్ 5 రూపాయలు మరియు ఇతర విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు, పిఆర్వో కొండల రావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



విశాఖసిటీ : తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఉత్తర నియోజకవర్గం 50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సనపల.వరప్రసాద్ పసుపు రంగు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలతో అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అత్యుత్తమ నాయకుడిగా పేరు సంపాదించడం గొప్ప విషయమని అన్నారు. తెలుగుదేశం పార్టీని దేశంలోని అత్యుత్తమ పార్టీగా గుర్తింపు తెచ్చి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా గుర్తింపు తీసుకువచ్చిన చంద్రబాబు ఘన కీర్తిని కొనియాడారు.నా జీవితమంతా పేద ప్రజల సేవకే అంకితం చేస్తానని వరప్రసాద్ పేర్కొన్నారు. వార్డులో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందని,తెలుగుదేశం పార్టీ జెండాను మోస్తున్న ప్రతి కార్యకర్తను మరచిపోనని,వారి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.అనంతరం వృదులకు పళ్ళు,నిత్యావసర సరుకులు,పేద మహిళకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సనపల రామచందర్రావు, ఎండా ధాత్రి, పేడాడ లలిత, హేమలత, బి.నారాయణరావు, మదన్ మోహన్ రాజు, మన్యపు శ్రీనివాస్, మట్టం.ప్రమీల నంబాళ్ల నాగరాజు, నంబాళ్ల సత్యనారాయణ, సనపల.భానుప్రకాష్, నిర్మల,నాగన్న, అజయ్, అన్నెపు.పరమేష్, పేడాడ.మధు, బంగారయ్య.అకెలా.సత్యనారాయణ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి తొలిమెట్టు...

## - పట్టుమహాదేవి కోనేరు పార్కు పనులు ప్రారంభం
## - సర్వాంగ సుందరంగా మారనున్న టెక్కలి ...



టెక్కలి : పట్టుమహాదేవి కోనేరు వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన పార్కు పనులను భూమిపూజ చేసి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రారంభించారు . పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందజేసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సర్వాంగ సుందరంగా పట్టుమహాదేవి కోనేరును రూపుదిద్దు తామని దువ్వాడ అన్నారు.కోనేరు పార్కు నిర్మాణంతో పట్టణం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం డి ఓ, తహాశీల్దార్,ఏ పి ఓ , వంశధార ఈ ఈ ,డీ ఈ,ఏ ఈ , పంచాయితి ఈ .ఓ , మండల సర్వేర్ , సర్పంచ్ గొండెల సుజాత , ఉప సర్పంచ్ గండి విశ్వశాంతి రెడ్డి , మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న విద్యా దీవెన 2 వ విడత ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొని ఆదిత్య ఇంజినీరింగ్ విద్యార్థులకు దువ్వాడ చేతుల మీదుగా జగనన్న విద్య దీవెన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దువ్వాడ మాట్లడుతూ ఇకపై ఏటువంటి ఉన్నత చదువులు చదవడం అనేది అందని ద్రాక్షగా భావించే ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థి కూడా జగనన్న ప్రభుత్వం లో ఏటువంటి చింత లేకుండా మరింత ఉన్నతంగా ఉన్నత చదువులు చదువుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సెక్రటరీ ఎల్ ఎల్ నాయుడు,డైరెక్టర్ %ఎ%.వి వి నాగేశ్వర రావు , ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్ రావు, కళాశాల యాజమాన్యం వారు అలానే టెక్కలి సర్పంచ్ గొండెల సుజాత ఉప సర్పంచ్ గండి విశ్వశాంతి రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లు కూలిన బాధితులను పరామర్శించిన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం : జీవీఎంసీ 35 వ వార్డు ప్రసాద్ గార్డెన్ లో పురాతన ఇంటి స్లాబ్ కూలి ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాలని సమాచారం తెలిసిన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆ ఇంటిని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అయన బాధితులకు తగిన సహాయం అందచేయాలని అధికారులను కోరారు.

జీవీఎంసీ అధికారులతో చర్చించి తగిన సహాయం చేస్తానని, ఎటువంటి సహాయానికైనా తనను సంప్రదించవచ్చని బాధిత కుటుంబానికి విల్లూరి ధైర్యం చెప్పి భరోసా నిచ్చారు. వార్డు పరిధిలో పురాతన గృహాలు ఉంటే తగిన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు విజ్ఞప్తి చేశారు. విల్లూరి వెంట స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# అవగాహనతో కరోనాకు అడ్డుకట్ట వేస్తున్నాం

## గవర్నర్‌కు వివరించిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : నగర ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ కరోనాను కట్టడి చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేస్తోందని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ ముఖ్య అతిధిగా విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో వర్చువల్ విధానంలో నిర్వహించిన 'క్రియేటింగ్ అవేర్‌నెస్ ఇన్ పబ్లిక్ ఎబౌట్ కోవిడ్ 19, ఎప్రాప్రియేట్ బిహేవియర్'లో వీసీ ప్రసాద రెడ్డి దృశ్యశ్రవణ మాధ్యమం(వర్చువల్) విధానంలో పాల్గొని ప్రసంగించారు.

విశ్వవిద్యాలయం పరంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను వర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరి చందన్‌కు విరవించారు. విశ్వవిద్యాలయంలో కరోనా నియంత్రణకు, కట్టడికి అవలంభించిన విధానాలను తెలియజేశారు.

యూనిసెఫ్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా 'రిస్క్ కమ్యూనికేషన్-కమూన్యనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రాజెక్టు'ను చేపట్టామని వీసీ తెలిపారు. దీనిలో భాగంగా నగరంలోని 33 మురికివాడల్లో విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు అవగాహన కార్యక్రమాలను చేపట్టారన్నారు. యూనిసెఫ్ అందించిన పోస్టర్లు, ఉపకరణాలను ఉపయోగిస్తూ వలంటీర్లు 7196 గృహాలలో 24,863 మందికి అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్వీకరిస్తూ టీకా మహోత్సవ్‌లో భాగంగా వాక్సినేషన్ ఆవశ్యకతను తెలియజేసే అవగాహన కార్యక్రమాలను నగరంలో నిర్వహించామన్నారు.

విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వర్సిటీ క్యాంపస్‌లోని ఉద్యోగులను వాక్సినేషన్ చేసుకోవాలని సూచించారని తెలిపారు. అదే విధంగా విశ్వవిద్యాలయం ఉద్యోగులకు 3 వేల డోసుల కోవిషీల్డ్ వాక్సిన్ మంజూరయినట్లు తమకు సమాచారం వచ్చిందని గవర్నర్‌కు వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర, వివిధ విశ్వవిద్యాలయాల అధికారులు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పోయేటప్పుడు ఏం తీసుకుపోం కదా

## ప్రైవేటు ఆస్పత్రుల తీరుపై హోంమంత్రి మేకతోటి సుచరిత అసహనం



గుంటూరు : కరోనా నియంత్రణపై హోంమంత్రి మేకతోటి సుచరిత కలెక్టర్, డాక్టర్లు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కరోనా పేరుతో ఎక్కువ డబ్బులు వసూలు చేసే ప్రైవేట్ హాస్పిటల్స్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో కరోనా పేరుతో డబ్బులు ఎక్కువ వసూలు చేస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన రేట్లు మాత్రమే అమలు చేయాలి అని తెలిపారు.

పేషెంట్ ఆస్పత్రిలో చేరగానే వెంటనే మూడు లక్షలు కట్టండి.. నాలుగు లక్షలు కట్టండి అని ఒత్తిడి చేస్తే ఎలా అంటూ సుచరిత అసహనం వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు మానవత్వంతో వ్యవహరించాలి అని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. డబ్బులు సంపాదించి ఏం చేసుకుంటాం.. పోయేటప్పుడు కూడా తీసుకు వెళ్ళం కదా అన్నారు సుచరిత.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు

## టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి



తిరుపతి : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, జనరంజక పాలన అందించిన ధర్మ పరిపాలకుడు శ్రీరాముడని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు ధర్మాచరణ అవలంబించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

శ్రీ రాముడు చూపిన బాటలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాముల వారి ఆశీస్సులు లభించాలని ఆయన ప్రార్థించారు. కోవిడ్ మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ శ్రీరామ నవమి జరుపుకోవాలని సుబ్బారెడ్డి కోరారు.

# ఏపీలో భారీగా పెరిగిన కేసులు

అమరావతి: ఏపీలో కరోనా విజృంభిస్తోంది. 24 గంటల వ్యవధిలో నమోదయ్యే కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్కరోజు వ్యవధిలో 37,922 నమూనాలను పరీక్షించగా 8,987 మందికి కొవిడ్ నిర్ధారణ అయింది. నిన్నటితో పోలిస్తే ఒక్కరోజులోనే 3వేలకు పైగా కేసులు అధికంగా నమోదయ్యాయి. అత్యధికంగా నెల్లూరు జిల్లాలో 1,347, అత్యల్పంగా పశ్చిమగోదావరి జిల్లాలో 99 మందికి వైరస్ సోకింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బులెటిన్‌లో వెల్లడించింది. తాజా సంఖ్యతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 9,76,987కి చేరింది.

24 గంటల వ్యవధిలో కొవిడ్ చికిత్స పొందుతూ 35 మృతిచెందారు. అత్యధికంగా నెల్లూరు జిల్లాలో 8 మంది మరణించగా.. చిత్తూరు, కడప జిల్లాల్లో ఐదుగురు చొప్పున, అనంతపురం, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాల్లో ముగ్గురేసి.. కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరేసి చనిపోయారు. తూర్పుగోదావరి, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్కరు మృతిచెందారు. తాజా మరణాలతో రాష్ట్రంలో కొవిడ్‌తో మృతిచెందిన వారి సంఖ్య 7,472కి చేరింది. ఒక్కరోజులో 3,116 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం 53,889 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,57,53,679 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

# రైతు, రైతు కూలీలు బాగుండాలి



విశాఖపట్నం : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతు బాగుంటేనే రైతు కూలీ బాగుంటాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వై ఎస్ ఆర్ సున్నా వడ్డీ (పంట రుణాలపై వడ్డీ మాఫీ ) పథకం రబీ 2019-20 కింద 6,27,906 మంది రైతులకు రూ. 128.47 కోట్ల వడ్డీ రాయితీ నిధులను కంప్యూటర్ బటన్ నొక్కి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఇచ్చిన మాటమేరకు, లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకొని, ఏడాది లోపు ఆ రుణం తిరిగి చెల్లించిన రైతులందరికి వై ఎస్ ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం వర్తింప చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ పథకాల ద్వారా రైతన్నలకు రూ. 61,400 కోట్ల ఆర్ధిక సహాయం చేసిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి కలెక్టరేట్ లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎ .ప్రసాద్, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి, వ్యవసాయ మార్కెట్ కమిటి సలహామండలి సభ్యులు వీసం రామకృష్ణ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 31,187 మంది రైతులకు రూ. 486.61 లక్షలు వారి బ్యాంకు ఖాతాలలో ఈ రోజు జమ అయినవని తెలిపారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం పంటకు పెట్టుబడి, విత్తనాలు, ఎరువులు, ఒక వేళ పంట నష్టపోతే ఇన్సూరెన్స్, పంట కొనుగోలు కేంద్రాలు ఇలా ప్రతి దశలోను ప్రభుత్వ పరంగా అండగా నిలబడుతున్నారని తెలిపారు. మునగపాక మండలం, మునగపాక గ్రామానికి చెందిన వెలగ వసంత రామకృష్ణ సింహాద్రి నాయుడు రూ. 67,000 రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా రూ. 2,700 వడ్డీ రాయితీని పొందారు.

పద్మనాభం మండలం, విజయరామపురం గ్రామానికి చెందిన వాజరానతాత అప్పడు రూ. ఒక లక్ష రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 3,600 వడ్డీ రాయితీని పొందారు. అచ్చుతాపురం మండలం, హరిపాలెం గ్రామానికి చెందిన సిరగడం పరశురామ్ నూకయ్య రూ. ఒక లక్ష రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 3,600 వడ్డీ రాయితీని పొందారు. పాయకరావుపేట మండలం, గోపాలపట్నం గ్రామానికి చెందిన పన్నీరు పాపారావు అప్పారావు రూ. ఒక లక్ష రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 3,600 వడ్డీ రాయితీని పొందారు. పాయకరావుపేట మండలం, గోపాలపట్నం గ్రామానికి చెందిన కలిదిండి సత్యన్నారాయణ రాజు భాస్కరరామమూర్తి రాజు రూ. ఒక లక్ష రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 3,600 వడ్డీ రాయితీని పొందారు. అనందపురం మండలం మచ్చవానిపాలెం గ్రామానికి చెందిన మీసాల త్రినాధ్ అప్పలనాయన రూ. ఒక లక్ష రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 3,600 వడ్డీ రాయితీని పొందారు.

రావికమతం మండలం రావికమతం గ్రామానికి చెందిన శెట్టి నాగేశ్వరరావు లచ్చిబాబు రూ. 27,000 రుణం తీసుకొని సకాలంలో చెల్లించగా , రూ. 1500 వడ్డీ రాయితీని పొందారు.

# కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకున్న జివిఎంసి మేయర్ దంపతులు





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గోలగాని హరివెంకట కుమారి దంపతులు ఇరువురూ మంగళవారం, ఆరిలోవ (FRU) డిస్పన్సరీ లో కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, జివిఎంసి లో 45 సంవత్సరంలు దాటిన ప్రజలు నిర్భయంగా కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, మే ఒకటవతేది నుండి 18 సంవత్సరంలు దాటిన ప్రతీ ఒక్కరికి వ్యాక్షిన్ వేయించబడుతుందని, ఎటువంటి అపోహలకు పోకుండా వ్యాక్సినేషణ్ వేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ వ్యాక్సినేషన్ వేసే ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు విచ్చలవిడిగా సంచరించవద్దని, బహిరం గ ప్రదేశాలలో మాస్కులు లేకుండా తిరగవద్దని, మార్కెట్లకు వెళ్ళేటప్పుడు మాస్కులు ధరించి వెళ్ళాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వీలైనంతవరకు 60 సంవత్సరాలు దాటిన వారు ఇంటివద్ద వుండాలని, పండుగలు, శుభ కార్యక్రమాలను 50 నుండి 100 మందితో మాత్రమే జరుపుకోవాలని, కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే టెస్టులు చేయించుకొని, డాక్టరు సలహా ప్రకారం మందులు వాడాలని సూచించారు.

# సెంట్రల్ ఫార్మసీ స్టోర్ పై విజిలెన్స్ దాడులు



విశాఖ క్రైం : విశాఖ కేజీ .హెచ్ ఎదురు గా ఉన్న సెంట్రల్ పార్మసీ స్టోర్ పై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపారాణి నేతృత్వంలో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈమేరకు నగరంలో పలు పార్మసీ స్టోర్ పై సెంటర్ లపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు తనిఖీలు చేపట్టారు . తనిఖీల్లో బాగంగా విశాఖ కేజీ .హెచ్ ఎదురు గా ఉన్న సెంట్రల్ పార్మసీ స్టోర్ తనిఖీలు నిర్వహించారు. కోవిడ్ పేసెంట్ లకు అందించాల్సిన " రెమ్ డేస్విర్ " కాలం చెల్లిన వ్యాక్షన్ ను తేదిలు మార్చి విక్రయిస్తునట్లు , దింతో పాటుగా అదే " రెమ్ డేస్విర్ " వ్యాక్షన్ ను 10 వేలకు విక్రయిస్తునట్లు కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో కోవిడ్ వ్యాక్షన్ లు అధిక ధరలకు అమ్ముతూ నాసి రకం మందులు విక్ర ఇస్తునట్లు వరస పిర్యాదులు మేరకు దాడులు నిర్వహిస్తునట్లు వెళ్లడించారు.

# 8వ జోన్ ప్రాంతాలలో కమిషనర్ పర్యటన



విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన ఎనిమిదవ జోన్ లో గల 93, 94 వార్డుల ప్రాంతాలైన నాయుడు తోట, సాయినాధ నగర్ ప్రాంతాలలో పర్యటించారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులు నిర్వహించేందుకుగాను తయారు చేసిన ప్రణాళికను, సంబంధిత ఎఎంఓహెచ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాలలో డోర్-టు-డోర్ దగ్గర వేరు చేసి ప్రజల వద్ద నుండి సేకరిస్తున్న తడి-పొడి చెత్త వివరాలను ప్రాంత వాసులను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారషాపులను తనిఖీ చేసి, అక్కడ మూడు బిన్ లు ఏర్పాటు చేసినదీ లేనిదీ తెలుసుకున్నారు. షాపుల వద్ద బిన్ లు ఏర్పాటు చేయని వారి వద్ద నుండి జరిమానాలు వసూలు చేయాలని జోనల్ కమిషనర్‌ను, ఎఎంఓహెచ్ ను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం గమనించి, చెత్తను తొలగించి, సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి, అపరాధ రుసుము వసూలు చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. 93వార్డు, 94వార్డు కార్పొరేటర్లు, వారి వార్డులలో గల సమస్యలను, కమిషనర్ దృష్టికి తీసుకు రాగా, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనా కార్యక్రమాలు జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎఎంఓహెచ్ లక్ష్మి తులసి, కార్యనిర్వాహక ఇంజనీరు(మెకానికల్) చిరంజీవి, 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాస రావు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com